## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.31.07-2018.**

## <u>నడుస్తున్న వ్యక్తిని ఢీకొట్టిన కేసులో లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.44/2013, సెక్షన్ 304-ఎ, 134 (ఎ) (బి) రెడ్ విత్ 187 యమ్.వి.యాక్ట్** కేసులో నిందితుడైన కృష్ణా జిల్లా, మచిలీపట్నంకు చెందిన రాజులపాటి వెంకట దాసు(51)కు ది.31.07.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,000/లు జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామానికి చెందిన దేవరపల్లి పరదేశి(63) కంకిపాడు గ్రామ నౌకరిగా పని చేస్తుండగా ది.12.02.2013వ తేది సాయంత్రం 6 గంటల సమయంలో కంకిపాడు, విజయలక్ష్మి థియేటర్ సమీపంలో బందరు రోడ్డులో నడుచుకుంటూ రోడ్డు దాటు చుండగా విజయవాడ నుండి ఉయ్యూరు ఎ.ఎ.ఎ1659 నెందరు గల లారీని నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి నడుచుకుంటూ వెళ్ళుతున్న పరదేశిని గ్రుద్దడం వలన, తీవ్ర గాయులు అవ్వగా చుట్టుప్రక్కల వారి సహాయంతో విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో జాయిన్ చేయగా చికిత్స పొందుతూ ది.15.02.2013వ తేది దేవరపల్లి పరదేశి(63) మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాదంపై జంపన వినోద్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ గుణరామ్ గారు కేసు నమోదుచేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణా జిల్లా, మచిలీపట్నంకు చెందిన రాజులపాటి వెంకట దాసు(51)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ పి.శ్రీకృష్ణ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 10 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు, ఈ రోజు అనగా ది.31.07.2018న నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---